# సెక్షన్ - 1

# Cross-cutting Concerns
# (Generic)


మాడ్యూల్-1 : విద్యాప్రణాళిక, విద్యార్థి కేంద్రీకృత బోధనావిధానాలు, అభ్యసనా ఫలితాలు మరియు సమ్మిళిత విద్య

మాడ్యూల్-2 : సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన పాఠశాల వాతావరణాన్ని ఏర్పాటుచేయడానికి అవసరమైన వ్యక్తిగత - సామాజిక లక్షణాలను వృద్ధిపరచడం

మాడ్యూల్-3 : కళ ఆధారిత అభ్యసం

మాడ్యూల్-4 : పాఠశాల స్థాయిలోనే మదింపు (School Based Assessment)

మాడ్యూల్-5 : పాఠశాలలో ఆరోగ్యం మరియు శ్రేయస్సు

మాడ్యూల్-6 : బోధనాభ్యసనం మదింపులో ఐ.సి.టి. అనుసంధానం

మాడ్యూల్-7 : ఆవిష్కరణలు


SCERT TELANGANA

ఒక ఉపాధ్యాయుడు తాను నేర్చుకోనంతవరకు వాస్తవంగా బోధించలేడు. ఒక దీపం వెలుగుతూ ఉంటేనే మరొక దీపాన్ని వెలిగించగలదు. ఒక ఉపాధ్యాయుడు తనకు సబ్జక్టు మొత్తం తెలుసని అనుకుంటాడో, జ్ఞానాన్ని తన జీవిత ప్రయాణంలో అనుసంధానించడో, ఆయన పాఠ్యాంశాన్ని పునరుక్తి చేయడానికే పరిమితమైతాడు. విద్యార్థుల మదిలో విషయాన్ని నింపుతాడేతప్ప, వారిలో పునరుద్దీపన కలిగించలేడు.

***రవీంద్రనాథ్ ఠాగూర*** ***(1994), "The English writing of Rabindranath Tagore: A miscellany". p. 64, Sahitya Academy***

# విద్యాప్రణాళిక, విద్యార్థి కేంద్రీకృత అభ్యసనం, అభ్యసన ఫలితాలు మరియు సమ్మిళిత విద్య

# CURRICULUM, LEARNER-CENTRED PEDAGOGY, LEARNING OUTCOMES & INCLUSIVE EDUCATION

## అవలోకనం :

విద్యాహక్కు చట్టం (ఆర్.టి.ఇ.) 2009 మరియు మన విద్యావిధానాల ఫలితంగా, చాలా సంవత్సరాలుగా ఉన్న మన తరగతిగదుల యొక్క కూర్పు ఒక్కసారిగా మారిపోయింది. ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ విద్యాబోధకులుగా మనం అభ్యాసకుల యొక్క వైవిధ్యాన్ని గ్రహించాలి. అలాగే పిల్లలందరికీ ఒకే పద్ధతిలో బోధించలేమని మరియు బోధించకూడదని గమనించాలి. అభ్యాసకులందరికీ సవాల్లు విసిరే బోధనాభ్యసన విధానాలను అవలంబించడం ద్వారా విద్యార్థులందరూ విజయాన్నిపొందేలా చేయాల్సిన అవసరం గతంలో కంటే ఇప్పుడు ఎక్కువగా ఉంది.

> "కొంతమంది పిల్లలు మనం బోధించే పద్ధతిలో నేర్చుకోలేకపోతే,
> వారు నేర్చుకునే పద్ధతిలో మనం బోధించాలి" – ఇగ్నేషియా ఎస్ట్రడా[1]

ఈ మాడ్యూల్ యొక్క ఉద్దేశ్యం మీలాంటి ఉపాధ్యాయులు మరియు అధ్యాపకులు తరగతిగదుల్లోని వైవిధ్యాన్ని గుర్తించడానికి మరియు వాటికనుగుణంగా సమ్మిళిత బోధనాభ్యసన విధానాలను ఎన్నుకోవడంలో సహాయపడటం. పరిశోధన మరియు అనుభవాల నుండి సేకరించి ఇచ్చిన సూచనలు ఒకే తరగతిలోని విభిన్న అభ్యసనావసరాలను తీర్చడానికి మరింత సమ్మిళిత అభ్యసన వాతావరణాన్ని కల్పించడానికి ప్రధానంగా సహాయపడతాయి. జాతీయ విద్యావిధానాలు, విద్యాప్రణాళికలు, పాఠ్యప్రణాళికలు, పాఠ్యపుస్తకాలు, జాతీయ విద్యాప్రణాళికాచట్రం ప్రధానంగా (NCF - 2005) మరియు ఇటీవల రూపొందించిన అభ్యసన ఫలితాలు (విద్యా ప్రణాళిక అంచనాలను బోధనాభ్యసన ప్రక్రియలతో అనుసంధానం చేయడం) మొదలగువాటి గురించి నిశితంగా తెలుసుకోవడానికి ఈ మాడ్యూల్‌లోని అంశాలు దోహదపడుతాయి.

> *భారతదేశం అనేక స్థానిక, ప్రాంతీయ సంస్కృతులతో కూడిన బహుళ సాంస్కృతిక సమాజం. ప్రజల మత విశ్వాసాలు, జీవన విధానాలు మరియు సామాజిక సంబంధాలపట్ల వారికున్న అవగాహన మొదలగునవి వివిధ వ్యక్తుల మధ్య విభిన్నంగా ఉంటాయి. అన్ని సమూహాలు మిగిలిన సమూహాలతో కలిసి జీవిస్తూ అభివృద్ధి చెందడానికి సమాన హక్కులు కలిగిఉన్నాయి. స్వాభావికంగా విభిన్న సంస్కృతుల సమాహారంగా ఉన్న మన సమాజం గురించి మన విద్యావ్యవస్థ స్పందించ వలసిన అసరం ఉంది.*
>
> *– జాతీయ పాఠ్యప్రణాళికా చట్రం NCF-2005*

> ***ముఖ్య గమనిక:*** *శిక్షణలో పాల్గొనే సభ్యులు చర్చలలో పాల్గొనేటట్లుగా, జతలుగాను, జట్లలోనూ పనిచేయునట్లుగా, మేధోమథనంలో, చర్చల్లో పాల్గొనునట్లుగా, ప్రతిస్పందనలను తెలియజేయునట్లుగా పరస్పర చర్చలలో నిమగ్నమయ్యేట్లుగా ఉపాధ్యాయ విద్యాబోధకులు మరియు కీ రిసోర్స్ పర్సన్స్ (KRP) వ్యవహరించాలి.*

[1] Ignacio Estrada, Director for Grants Administration at Gordon and Betty Moore Foundation; htttpp://www.aids.org.

SCERT TELANGANA

## అభ్యసనా లక్ష్యాలు


ఈ మాడ్యూల్ ఉపాధ్యాయులకు కింది విధంగా ఉపయోగపడుతుంది.

- విద్యావిధానాలు, జాతీయ విద్యాప్రణాళికా చట్రం రూపకల్పన విద్యాప్రణాళికల మధ్య సంబంధాన్ని, వాటి విధులు, బోధన, మూల్యాంకనాల గురించి వివరిస్తుంది.
- 2005 జాతీయ విద్యాప్రణాళికా చట్రం యొక్క దృక్పథాన్ని వివరిస్తుంది, మరియు అది పాఠ్యప్రణాళిక, పాఠ్యపుస్తకాలుగా ఎలా రూపుదాల్చిందో తెలియజేస్తుంది.
- భిన్నత్వం గురించి ఉన్నతమైన అవగాహనను పెంపొందిస్తుంది, సమ్మిళిత విద్యను ప్రోత్సహించే వైఖరులను అలవరచుకునేలా తోడ్పడుతుంది.
- తగిన బోధనా పద్ధతులను ఉపయోగించడం ద్వారా విద్యార్థుల యొక్క అభ్యసనా ఫలితాలను మెరుగుపరచడానికి ప్రస్తుతం ఉన్న నైపుణ్యాలను బలోపేతం చేస్తుంది.
- లింగ వివక్షతలేని తరగతిగది వాతావరణాన్ని కల్పించడానికి విభిన్నమైన అభ్యసన కృత్యాలు / కార్యక్రమాల రూపకల్పనకు తోడ్పడుతుంది.

### ఇతివృత్తం గురించి :

#### వివిధ పదజాలం, విద్యా విధానాలు, చట్రాల గురించి విడమర్చి చెప్పడం

పైన పేర్కొన్న లక్ష్యాలను సాధించడానికి జాతీయ విద్యావిధానాలు, మరియు జాతీయ విద్యాప్రణాళికా చట్రాల గురించి నిశితంగా పరిశీలిద్దాం. విద్యాప్రణాళిక, పాఠ్యప్రణాళిక, పాఠ్యపుస్తకాలు మరియు అభ్యసన ఫలితాలను గురించి అవగాహనను పెంపొందించుకుందాం.




### *జాతీయ విద్యా విధానం :*

భారతదేశంలో ఇటీవలే విస్తృతమైన విద్యారంగానికి చెందిన వివిధ అంశాలను వివరిస్తూ రూపొందించిన జాతీయ విద్యావిధానం (NEP) 2019 ముసాయిదాను ప్రజాక్షేత్రంలో ఉంచారు. చర్చలు మరియు సిఫార్సులు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయి. (www.mygov.in). వివిధ వర్గాలకు చెందినవారిలో ఉపాధ్యాయుల యొక్క అభిప్రాయాలు గొప్ప విలువను సంతరించుకున్నవి. ఈ జాతీయ విద్యావిధానానికి ముందు 1968 మరియు 1986వ సంవత్సరాలలో రెండు జాతీయ విద్యా విధానాలను రూపొందించారు. 1986 జాతీయ విద్యా విధానం జాతి, మత, కుల, వర్గ, ప్రాంత, లింగ భేదాలతో సంబంధం లేకుండా విద్యార్థులందరూ (పోల్చదగిన నాణ్యత) ఆశించిన విధంగా నాణ్యమైన విద్యను పొందాలని పేర్కొన్నది. సంబంధిత సంస్థల యొక్క సహకారంతో జాతీయ విద్యాపణాళిక చట్రాన్ని జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (NCERT) తప్పనిసరిగా అభివృద్ధి చేయాలని తెలిపింది. విద్యావిధానం యొక్క విధాన పత్రాలను చదువడానికి http://www.ncert.nic.in/newpolicy.html లింక్‌ను సందర్శించండి.

SCERT TELANGANA

జాతీయ విద్యా వ్యవస్థ జాతీయ విద్యాప్రణాళిక చట్రంమీద ఆధారపడి ఉంటుంది. ఇందులో మార్పు చేర్పులకు అనుగుణమైన వివిధ అంశాలతోపాటు ముఖ్యమైన అంశాలు ఉంటాయి. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర, రాజ్యాంగపరమైన బాధ్యతలు మరియు జాతీయ గుర్తింపును పెంపొందించడానికి అవసరమైన ఇతర విషయాలు ప్రధానమైన అంశాలుగా ఉంటాయి. ఇవి అన్ని సబ్జక్టులలోని పాఠ్యాంశ విషయాల్లో అంతర్లీనంగా ఉంటాయి. భారతదేశం యొక్క సాంస్కృతిక వారసత్వం, సమతుల్యత, ప్రజాస్వామ్యం మరియు లౌకిక వాదం, లింగ సమానత్వం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక అడ్డంకులను తొలగించడం, చిన్న కుటుంబ ప్రమాణాలను పాటించడం, శాస్త్రీయ దృక్పథాన్ని దృఢపరచడం వంటి విలువలను ప్రోత్సహించడం వంటివి ఉన్నాయి. అన్ని విద్యా కార్యక్రమాలు ఖచ్చితంగా లౌకిక విలువలకు కట్టుబడి ఉంటాయి (జాతీయ విద్యావిధానం 1986)

**చర్చనీయాంశాలు :**

*కాలంతోపాటు విధానాలు కూడా మారుతాయి. ఈ మార్పు NEP-1986 నుండి NEP-2019 ముసాయిదా రూపకల్పన చేయడంలో స్పష్టంగా కనిపిస్తుంది. ఉదాహరణకు, ఎన్.ఇ.పి.-1986లో చెప్పిన పాఠశాల విద్యా విధానం 10+2+3 కాగా, NEP- 2019 ముసాయిదాలో సూచించిన పాఠశాల విద్యా విధానాలపై మీ అవగాహన ఏమిటో మీ భాగస్వామితో చర్చించండి. అలాగే ఈ రెండు విధానాల మధ్యగల మరొక తేడాను గురించి వారితోపంచుకోండి.*

### జాతీయ విద్యాప్రణాళిక చట్రాలు - చారిత్రక దృక్పథం

NCF - 2005 అనేది ఒక మైలురాయి వంటి పత్రం. తరగతిగది చిక్కులు గురించి మరింత లోతుగా తెలుసుకునే ముందు వివిధ విధానాలు మరియు వాటి చట్రాలను గురించిన చారిత్రక అవలోకనం అవసరం. విద్యాప్రణాళిక సామగ్రిని తప్పనిసరిగా అభివృద్ధి చేయడం కోసం 1961లో NCERT ని స్థాపించారు.

మొదటి పాఠ్యప్రణాళిక చట్రాన్ని 1975లో అభివృద్ధి చేశారు. NPE -1986కు కొనసాగింపుగా, 1988వ సంవత్సరంలో "ప్రాథమిక మరియు సెకండరీ విద్య కొరకు జాతీయ విద్యాప్రణాళిక చట్రం" అనే మరొక విద్యాప్రణాళిక చట్రాన్ని NCERT తీసుకువచ్చింది.

NPE 1986 పేర్కొన్న జాతీయ మౌలికాంశాలను ఇది ముఖ్యమైనవిగా ప్రస్తావించింది. 2000వ సంవత్సరంలో "పాఠశాల విద్య - 2000" కొరకు జాతీయ విద్యాప్రణాళిక చట్రాన్ని రూపొందించారు. నేర్చుకున్న విద్య అభ్యాసకుల సామాజిక, సాంస్కృతిక, భావోద్వేగ మరియు ఆర్థిక అవసరాల గురించి ప్రతిస్పందించడానికి సహాయపడేలా ఉండాలని ఈ విద్యాప్రణాళిక ప్రధానంగా ప్రస్తావించింది.

**NCF-2005 మార్గదర్శక సూత్రాలు**



- తరగతి గది బయట జీవితాన్ని, జ్ఞానాన్ని మన బోధనతో అనుసంధానించాలి.



- అభ్యసనాన్ని కంఠస్థం చేసే పద్ధతుల నుంచి దూరం చేయాలి.



- పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థి సంపూర్ణ వికాసానికి తోడ్పడేలా విద్యాప్రణాళికను బలోపేతం చేసుకోవాలి.



- పరీక్షల్ని మరింత సరళీకరించి తరగతి గది అనుభవాలతో అనుసంధానం చేయాలి.



- మనదేశ ప్రజాస్వామ్య విధానాలకు లోబడి శ్రద్ధాసక్తులతో కూడిన ఉనికి పెంపొందించడం. (Nurturing an over-riding identity informed by caring concerns within the democratic polity of the country.)

SCERT TELANGANA

కరదీపిక 1

## NCF-2005 సంక్షిప్త సారాంశం :

2005 లో ఎన్.సి.ఇ.ఆర్.టి. జాతీయ విద్యాప్రణాళిక చట్రం 2005తో పాటు పాఠశాల విద్యకు సంబంధించిన వివిధ అంశాల గురించి 21 ఆధారపత్రాలను తీసుకువచ్చింది. జాతీయ విద్యాప్రణాళిక చట్రం 2005 అమలు గురించి ఉచిత మరియు నిర్బంధ విద్యాహక్కు చట్టం - 2009 కూడా స్పష్టంగా ప్రస్తావించింది. శిశు కేంద్రీకృత వాతావరణాన్ని నిర్మించడం మరియు అభ్యాసకులకు ఎటువంటి ఒత్తిడి లేని అభ్యసనాన్ని కల్పించడం గురించి ఇది దృష్టి సారించింది. మరిన్ని వివరాల కొరకు http://mhrd.gov.in/rte అనే వెబ్‌లింక్‌ను సందర్శించండి.

సామాజిక మరియు ఆర్థిక మార్పుల దృష్ట్యా, జాతీయ విద్యాప్రణాళిక చట్రం - 2005 (NCF 2005) పాఠశాల విద్య యొక్క ఈ కింది లక్ష్యాలను గుర్తించింది.

- పిల్లలు స్వతంత్రంగా ఆలోచించడం, వ్యవహరించడం మరియు ఇతరుల సంక్షేమం గురించి అనుభూతుల పట్ల సున్నితంగా స్పందించడం.
- నూతన పరిస్థితులకనుగుణంగా సృజనాత్మకంగా, నమ్రతతో స్పందించడానికి మరియు ప్రజాస్వామిక ప్రక్రియల్లో భాగస్వాములైయ్యేలా పిల్లలను బలోపేతం చేయడం.
- ఆర్థిక కార్యకలాపాలలో పాలు పంచుకునేలా, సామాజిక పరివర్తన దిశగా పనిచేయగలిగే సామర్థ్యాన్ని పిల్లల్లో పెంపొందించడం.

ఈ లక్ష్యాలను సాధించడానికి సమానత్వం, నాణ్యత మరియు మార్పులు స్వీకరించే లక్షణాలపై పాఠశాలలు దృష్టిపెట్టాలి. మన దేశంలోని వైవిధ్యత దృష్ట్యా విద్యార్థుల నేపథ్యాలను, సందర్భాలను తరగతి గదుల్లోకి తీసుకురావడం అవసరం. ఉపాధ్యాయుల పాత్ర పాఠ్యపుస్తకాలకంటే ఉన్నతమైనదని NCF 2005 నొక్కి చెప్పింది. పాత్రపోషణ (రోల్‌ప్లే), చిత్రలేఖనం, పెయింటింగ్స్, డ్రామాలు, క్షేత్రపర్యటనలు మరియు ప్రయోగాలు చేయడం వంటి వాటి ద్వారా విద్యార్థులు తమ స్వంత అనుభవాల నుండి కూడా నేర్చుకోవచ్చు.

**"మూల్యాంకనం కూడా అభ్యసనమే"** అని భావింపజేసే అవసరం గురించి NCF 2005 పేర్కొన్నది. మూల్యాంకనం తరగతి బోధనాభ్యసన ప్రక్రియల్లో అంతర్నిర్మితంగా ఉండేలా చూడవలసిన అవసరాన్ని గురించి కూడా NCF 2005 నొక్కి చెప్పింది. పరీక్షా ఫలితాలకోసం ఎదురుచూడటం మరియు నమోదుచేయడం, రిపోర్ట్ చేయడం కోసం సమయాన్ని వెచ్చించడం కంటే పిల్లలకు తక్షణ సహాయాన్ని అందించే ఉద్దేశ్యంతో ఉపాధ్యాయులు పిల్లలను తమదైన రీతిలో నిరంతరంగా మరియు సమగ్రంగా మూల్యాంకనం చేయడం ముఖ్యమని తెలిపింది. గణితం, భాషలు, విజ్ఞానశాస్త్రాలు మరియు సాంఘికశాస్త్రాల అభ్యసనంతోపాటు జీవన నైపుణ్యాలు, వ్యక్తుల, సామాజిక, భావోద్వేగ మరియు మానసిక చలనాత్మక నైపుణ్యాలకు కూడా ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించింది. విద్యార్థి కేంద్రీకృత అభ్యసనాన్ని NCF 2005 ప్రముఖంగా ప్రస్తావించి పాఠ్యప్రణాళిక (సిలబస్)ను అభివృద్ధి చేయాలని తెలిపింది. పాఠ్యపుస్తకాల రూపకల్పన, తరగతి గది కృత్యాల గురించి ప్రణాళిక చేసేటప్పుడు విద్యార్థి కేంద్రీకృతంగా రూపొందించాలని సూచించింది.

ఉదాహరణకు, ప్రాథమిక స్థాయిలో "మొక్కలు" గురించి ఒక వివరణను చేర్చాలనుకుంటే, పిల్లలు వారి రోజువారీ జీవితంలో చూడగలిగే, తాకే మరియు మాట్లాడగలిగే మొక్కలను గురించి పాఠ్యప్రణాళిక (సిలబస్)లో

SCERT TELANGANA

దృష్టిపెట్టాలి. పాఠ్యపుస్తకం దాని యొక్క వివరణను అందించాలి. పిల్లలు తమ ఇళ్ళ వద్ద, పరిసర ప్రాంతాల్లో, పాఠశాలలో మరియు ఇతర ప్రాంతాల వద్ద చూసిన మొక్కల గురించిన అనుభవాలను ఒకరితోఒకరు పంచుకునే చిత్రాలు మరియు పోస్టర్లను తయారుచేసే అవకాశాలను కల్పించడం గురించి ఉపాధ్యాయుడు ప్రణాళికలో చేర్చాలి. ఈ ప్రక్రియలో విద్యార్థులు తమ అనుభవాలను పాఠ్యపుస్తకంలో ఇచ్చిన అంశాలతో పోల్చుకుంటారు, అనుసంధానిస్తారు. ఇలా చేస్తున్నప్పుడు, ప్రతి విద్యార్థి సాధించిన అభ్యసన ఫలితాల పురోగతిని ఉపాధ్యాయులు గమనిస్తారు.

**చర్చనీయాంశాలు :**

*పాఠశాలలో ఉపాధ్యాయుడి రోజువారీ కార్యకలాపాల గురించి ఇద్దరిద్దరు కలిసి చర్చించండి. పైన పేర్కొన్న విద్యా లక్ష్యాలు ఏవైనా రోజువారీ బోధనలో చోటుచేసుకొన్నాయా విశ్లేషించండి. మీరు రోజువారి బోధనాభ్యసన ప్రక్రియను ఏ విధంగా నిర్వహిస్తారు?*

## పాఠశాలలో నేర్చుకొనే సబ్జక్టులు మరియు NCF 2005

NCF 2005 మరియు వివిధ సబ్జెక్టుల యొక్క బోధనను నిశితంగా పరిశీలిద్దాం. బహుభాషా బోధనా సమయంలో బహుభాషా సామర్థ్యాన్ని పెంపొందించడానికి భాషను ఒక వనరుగా ఉపయోగించాల్సిన అవసరముందని ఇది ప్రముఖంగా పేర్కొంది. వివిధ సబ్జక్టులను బోధించేటప్పుడు భాషాభ్యసనానికి కూడా ప్రాముఖ్యతను ఇవ్వాలి. చదువడం, రాయడం, వినడం, మాట్లాడడం అనేవి వివిధ సబ్జక్టులలో విద్యార్థుల పురోగతికి దోహదం చేస్తాయి. ఇది విద్యాప్రణాళిక రూపకల్పనకు ఆధారం కావాలి. ఆలోచన, తార్కిక వివేచన, దృశ్యీకరణ, అమూర్త భావనలను అర్థం చేసుకోవడం, సమస్యలను రూపొందించుటకు మరియు పరిష్కరించడం వంటి వాటిని పెంపొందించే విధంగా గణితాన్ని బోధించాల్సిన అవసరం ఉంది. పిల్లలు తమ రోజు వారీ అనుభవాలను పరిశీలించడానికి మరియు విశ్లేషించడానికి అనుగుణంగా సైన్సు బోధన మెరుగుపడాలి. పర్యావరణానికి సంబంధించిన విషయాలకు ప్రాధాన్యతనివ్వడానికి ప్రతి సబ్జక్టులో బాహ్యపరిసరాలలోకి వెళ్లిచేసే ప్రాజెక్టు పనులతో కూడిన విస్తృత కార్యకలాపాలను నిర్వహించాలి.

సాంఘికశాస్త్ర అభ్యసనం అట్టడుగు వర్గాల దృక్పథం యొక్క ఏకీకరణకు ప్రాధాన్యమివ్వాలి. సాంఘికశాస్త్ర సంబంధిత అంశాలను రూపొందించేవారు దీనిని దృష్టిలో పెట్టుకోవాలి. అట్టడుగు వర్గాలు, మైనారిటీలకు చెందిన పిల్లల పట్ల లింగ, న్యాయపరమైన వివక్షత లేకుండా సున్నితత్వం పాటించడం గురించి సామాజిక శాస్త్రానికి సంబంధించిన అన్ని విధానాల ద్వారా తెలియజేయాలి. NCF 2005 విద్యాప్రణాళికకు చెందిన నాలుగు ఇతర రంగాలపై కూడా దృష్టి సారించింది. అవి: **"పని విద్య, కళ మరియు వారసత్వపు హస్తకళలు, ఆరోగ్య-వ్యాయామ విద్య మరియు శాంతి."** వీటిని పాఠ్యాంశాల పరిధిలోకి తీసుకురావాలని సూచించింది. ప్రాథమిక దశనుండే పనితో అభ్యసనాన్ని ముడిపెట్టాలని తెలిపింది. దీనివల్ల జ్ఞానం అనుభవంగా మారి స్వావలంబన చేకూరుస్తుంది. దీనివల్ల సృజనాత్మకత, పరస్పర సహకారం వంటి ముఖ్యమైన వ్యక్తిగత మరియు సామాజిక విలువలు కూడా పెంపొందించబడుతాయి.

అన్ని స్థాయిలలో కళను ఒక సబ్జక్టుగా సిఫార్సు చేసారు. అంటే నాలుగు ప్రధాన రంగాలైన సంగీతం, నృత్యం, దృశ్య ప్రదర్శనరూపాలు, థియేటర్ ఆర్ట్సులకు ప్రాధాన్యతను ఇచ్చింది. వీటిని చర్చించడం, పాల్గొనడం వంటి భాగస్వామ్య పద్ధతుల ద్వారా నేర్చుకునేలా చేయాలి.

కరదీపిక
1

NCF 2005 కు అనుగుణంగా సమ్మిళిత వాతావరణంలో విద్యార్థి కేంద్రీకృత బోధనా శాస్త్ర దృక్పథాలు ప్రతిబింబించేలా పాఠ్యప్రణాళికలు, పాఠ్యపుస్తకాలను రూపొందించారు. పాఠ్యాంశ విషయాలకోసం అభివృద్ధి చేసిన పాఠ్యప్రణాళిక (సిలబస్), పాఠ్యపుస్తకాల ద్వారా ప్రతి విద్యార్థి నేర్చుకునే సామర్థ్యం ఉందని మనం గుర్తుంచుకోవాలి. అయితే అభ్యసన వాతావరణం, పరిస్థితులు మరియు అవసరానికి తగిన సామగ్రి మొదలైనవి సమకూర్చినప్పుడు నేర్చుకోవడం ఆసక్తిని కలిగిస్తాయి. అందువల్ల ఏ పాఠ్యపుస్తకాన్ని బోధించినా, దానికి సంబంధించిన లక్ష్యాలు ప్రతిబింబించేలా, వైకల్యం, అణగారిన వర్గాల పిల్లలతోపాటు మిగతా పిల్లలు అందరు వీటిని ఎలా వినియోగిస్తారో దృష్టిలో పెట్టుకోవాలి.

**చర్చనీయాంశాలు :**

- *విద్యార్థి కేంద్రీకృత బోధన విధానాలను పెద్ద తరగతి గదుల (ఎక్కువ మంది పిల్లలు గల తరగతి) యందు ఉపయోగించవచ్చా?*
- *విద్యార్థి కేంద్రీకృత బోధనకు అనుగుణంగా అన్ని సబ్జెక్టులకు ప్రణాళిక చేయవచ్చా?*

***విద్యాప్రణాళిక :***

మనమందరం పాఠశాల ప్రక్రియ ద్వారా వెళ్ళాం. పాఠశాలలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడే అన్ని కార్యకలాపాలను, విద్యాప్రణాళిక ఆధారంగా నిర్వహిస్తారని మనకు తెలుసు. విద్యాప్రణాళిక మరియు దాని బోధన గురించిన అవగాహన పాఠశాల విద్యతో సంబంధం ఉన్న వారందరికీ అవసరం. దీనివల్ల పాఠ్యపుస్తకంలోని విషయము (కంటెంట్) ద్వారా జ్ఞానాత్మక మరియు మానవత విలువల అభివృద్ధికి సంబంధించిన విషయాలను అర్థంచేసుకుంటూ, లింగభేదం లేకుండా బోధనాభ్యసన ప్రక్రియలో అభ్యాసకులందరినీ భాగస్వాములయ్యేలా చేయగలుగుతారు.

**విద్యాప్రణాళిక నిర్ణయించే ప్రాథమిక అంశాలు : అవి**

అభ్యసన స్వభావం, ఆమోదించిన సిద్ధాంతాలు మరియు సామాజిక ప్రభావాల ద్వారా అందిన మానవ అభివృద్ధి పరిజ్ఞానం. దీనికి అదనంగా సమాజం యొక్క అవసరాలు మరియు ఆకాంక్షలు, వివిధ సబ్జక్టులు, పాఠ్యాంశాలు మరియు వాటి కూర్పు వంటివి విద్యాప్రణాళిక స్వభావాన్ని నిర్ణయిస్తాయి. దీంతోపాటు విద్యాప్రణాళిక పరివర్తన కారకమైన పాత్రను పోషిస్తుంది.

పాఠశాల విద్యావ్యవస్థలో కొన్ని అంశాలు విద్యాప్రణాళిక ద్వారా అనధికారికంగా బోధింపబడడం అంతర్గతంగా ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ బోధకులకూ తెలిసిన విషయమే.

పాఠశాల ప్రక్రియలలో విద్యాప్రణాళిక ద్వారా విద్యార్థుల ప్రవర్తన, విద్యార్థులు సంపాదించే వైఖరులు ఇమిడి ఉంటాయి. అయితే వీటిని తెలియకుండానే చేసారు. విద్యార్థులు పాఠశాలలో గ్రహిస్తారు. ఇది సాంప్రదాయక అధ్యయన కోర్సులో భాగం కావచ్చు లేకా కాకపోవచ్చు.

విద్యాప్రణాళిక ఒక ప్రణాళికాబద్ధమైన కార్యకలాపాల సమాహారంగా అర్థం చేసుకోవచ్చు. ఇది ఒక నిర్దిష్టమైన లక్ష్యం / కొన్ని లక్ష్యాలను అమలుచేయడానికి రూపొందించబడినది. ఇందులో బోధనాంశాలకు సంబంధించిన విషయం, అభ్యాసకులలో అభివృద్ధి చేయవలసిన జ్ఞానం, నైపుణ్యాలు మరియు వైఖరులతో కూడి ఉంది. ఇది పాఠ్యప్రణాళిక, పాఠ్యపుస్తకాలు, ఇతర అభ్యసన సామగ్రి, బోధనాపద్ధతి మరియు మదింపులతో పాఠ్య విషయ ఎంపిక విధానాలు, పాటించిన ప్రమాణాలు, పద్ధతులు, సామగ్రి మరియు మూల్యాంకనం కలిగి ఉంటుంది. మరింత సమాచారం తెలుసుకోవడానికి NCERT వారు ప్రచురించిన "విద్యాప్రణాళిక, పాఠ్యప్రణాళిక (సిలబస్) మరియు పాఠ్యపుస్తకాలు – ఆధారపత్రం" ను చూడండి.

### *పాఠ్యప్రణాళిక (సిలబస్) :*

పాఠ్యప్రణాళిక తరగతి వారీగా, సబ్జెక్టు వారీగా ఇతివృత్తాలను, అంశాలను అందజేస్తుంది. వాటిని పూర్తిచేయాల్సిన కాల వ్యవధితోపాటు మదింపు / మూల్యాంకన ప్రమాణాలను కూడా తెలియజేస్తుంది. పాఠ్యప్రణాళిక అనేది కోర్సుకు చెందిన సమాచారాన్ని తెలియజేయడంతోపాటు అంచనాలు మరియు బాధ్యతలను గురించి నిర్వచించే పత్రం. ఇది బోధన కోసం అవసరమైన పత్రం. ఇది కోర్సు యొక్క పరిధి, ప్రాథమిక అంశాలతోకూడి ఏ అంశాన్ని ఎప్పుడు పూర్తిచేయాలి? ఇందుకనుగుణంగా వారాంతపు ప్రణాళిక, పరీక్షల జాబితా, మదింపు / మూల్యాంకనాలను తగిన ఛార్టులతో సహా వివరిస్తుంది. ఇది అభ్యసన ఫలితాలు, మదింపులు, బోధనా విధానాలు ప్రక్రియల మధ్య సంబంధాలను వివరిస్తుంది. విద్యార్థులకు దిశానిర్దేశనం చేయడానికి అనుగుణంగా కోర్సు యొక్క నిర్మాణాత్మక అమరికను వారి అభ్యసనం ద్వారా ప్రస్ఫుటం చేస్తుంది. విద్యాసంబంధమైన సిలబస్‌కు నాలుగు ముఖ్యమైన భాగాలు ఉన్నాయి. అవి: ఇతివృత్తం మరియు ప్రశ్నలు, లక్ష్యాలు, సూచించిన కృత్యాలు / కార్యకలాపాలు, వనరులు మరియు ఉపాధ్యాయులకు సూచనలు.

### *పాఠ్యపుస్తకాలు :*

పాఠ్యప్రణాళికలో పొందుపరచిన విషయాలు / ఇతివృత్తాల గురించిన సమాచారాన్ని పాఠ్యపుస్తకాలు అందిస్తాయి. పాఠ్యపుస్తకం విద్యార్థులందరికీ ముద్రిత / డిజిటల్ అభ్యసన వనరు. ఇవి విద్యార్థులకు / అభ్యాసకులకు స్నేహపూర్వకంగా మరియు NCF దృక్పథాన్ని ప్రతిబింబించేలా ఉండాలి.

### విద్యార్థి కేంద్రీకృత పాఠ్యపుస్తకాల యొక్క లక్షణాలు :

- తక్కువ సమాచారంతో పరస్పర చర్యలకు తగ్గట్లుగా ఉంటూ ఎక్కువ కృత్యాలతో కూడి ఉండడం.
- విద్యార్థులు స్వంతంగా జ్ఞాన నిర్మాణం చేసుకోవడానికి వీలుగా ప్రతిస్పందించడానికి తగినంత అవకాశాలు కలిగి ఉండడం.
- మన దేశం యొక్క వైవిధ్యాన్ని పరిగణనలోనికి తీసుకోవడం.




గమనిక: పై పటములోని సంభాషణలు తదుపరి పేజీలో వివరించడం జరిగింది.

- రాజ్యాంగ విలువల పట్ల ప్రజాస్వామిక నిబద్ధతను ప్రదర్శించడం.
- సామాజిక అంశాలైన లింగబేధం, సమైక్యత మొదలైన అంశాలను గురించి సున్నిత దృక్పథాన్ని పెంపొందించడం.
- పనిచేయడానికి వీలుగా స్థలాన్ని అందించే ప్రయత్నం చేయడం.
- ICT విషయాల కోసం చోటు కల్పించే ప్రయత్నం చేయడం.
- అంతర్గత మూల్యాంకనానికి చోటు కలిగి ఉండడం.
- పాఠశాల విషయాలను సరళమైన భాషలో అందించడం.
- కళలు, ఆరోగ్య మరియు శారీరక విద్యను అనుసంధానించడం.

## మనం ఏమేమి తింటాం

నిన్న రాత్రి నేను, సజ్జలు మరియు బెల్లంతో తయారుచేసిన చపాతీ తిన్నాను

నేను అన్నం మరియు పప్పు వండాను

నిన్న మా ఇంట్లో ఎటువంటి ఆహారం వండలేదు.

నేను మా నానమ్మతో కలసి గురుద్వారాలో ఉన్న వంటశాలకు వెళ్ళాను. మేము పప్పు మరియు చపాతి తిన్నాము.

మా అమ్మ నాకు ఇష్టంలేని పాయసం మరియు పూరీ తయారుచేసింది. అందుకనే నేను వాటికి బదులుగా ఆమ్లెట్ తిన్నాను.

మా అమ్మ చేపలు వండింది. అవి చాలా ఎక్కువ తిన్నాను. అవి చాలా రుచికరంగా ఉన్నాయి.

మా అమ్మ తను పనిచేసే చోట మా గురించి నూడిల్స్ కొన్నది. వాటిని మేము ఇష్టంగా తిన్నాము.

### పాఠశాలల్లో గ్రంథాలయాల పాత్ర :

పాఠశాల గ్రంథాలయాన్ని ఒక మేధోపరమైన ప్రదేశంగా భావించాలని NCF 2005 సూచించింది. ఇక్కడ ఉపాధ్యాయులు, పిల్లలు మరియు సమాజంలోని సభ్యులు వారి యొక్క జ్ఞానాన్ని, కల్పనాశక్తిని మరింత పెంచుకునే మార్గాలను కనుగొంటారు.

పాఠశాల గ్రంథాలయం పాఠశాలలో నేర్చుకునే అన్ని పాఠ్యాంశాలకు సంబంధించి సమాచారాన్ని ఏకీకృతం చేసుకునే కేంద్రంగా ఉండాలి. అక్షరాస్యతపై చాలా సంవత్సరాలుగా జరిగిన అధ్యయనాల నుండి విద్యావేత్తలు తెలియజేసిన అభిప్రాయం ప్రకారం పుస్తకాలతో ఎక్కువ పరిచయం కలిగిన పిల్లలు మంచి పాఠకులుగా మారుతారు.

SCERT TELANGANA

విద్యార్థులు ప్రతిరోజూ పుస్తకాలు చదివేలా, గ్రంథాలయాలను విస్తృతంగా ఉపయోగించి పుస్తకాల ద్వారా మెరుగైన పఠనతీరును పెంచుకునేలా ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించవచ్చు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకు మించిన జ్ఞాన వనరులను అన్వేషించే అవకాశాన్ని ఉపాధ్యాయులు అందించవచ్చు. నేటి బాలల గ్రంథాలయాల్లోని సాహిత్యం కేవలం కథలకు మాత్రమే పరిమితం కాకుండా కాల్పనిక, వాస్తవిక మరియు కవిత్వం వంటి విస్తృతమైన పుస్తకాలను కూడా కలిగి ఉంది. ప్రారంభ తరగతుల పిల్లలు మొదలుకొని యువకులు వరకు నేర్చుకోవడానికి గ్రంథాలయాలు దోహదం చేస్తాయి. అంతేకాకుండా ఉపాధ్యాయులకు కూడా ఒక గొప్ప వనరుగా ఉంటుంది. పాఠశాల గ్రంథాలయాలు ప్రత్యేక గదిలోగానీ, తరగతిగది గ్రంథాలయంగా గానీ, ఏ రూపంలో ఉంటే అది బాగా పనిచేస్తుందని పాఠశాల భావిస్తుందో ఆ విధంగా వాటిని నిర్వహించాలి. పిల్లలు పుస్తకాలతో పరస్పర చర్య జరపడం అనేది ప్రధానమైనది. రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు వారి స్థానిక పరిస్థితుల ఆధారంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, లైబ్రేరియన్లు పాఠశాలల్లో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడానికి మరియు దానిని నిర్వహించడానికి కొన్ని అవసరమైన మార్గదర్శకాలను అందించడానికి గ్రంథాలయ శిక్షణ మాడ్యూల్‌ను SCERT / SIET ద్వారా అభివృద్ధి చేయవచ్చని సూచించారు.

**చర్చనీయాంశాలు :**

- *మీ తరగతి గదిలోని పాఠ్యపుస్తకాల పరిధిని దాటి నిర్వహించిన ఒక బోధనాభ్యసన అనుభవాన్ని పంచుకోండి. అటువంటి అనుభవంలో విద్యార్థుల భాగస్వామ్యం మరియు అభ్యసనం గురించి మీ అభిప్రాయాలను తెలుపండి.*
- *పాఠశాల విద్యలో గ్రంథాలయాలు ఒక ముఖ్యమైన భాగం కానీ, ఎక్కువగా వీటిని పుస్తకాలతో నిండిన ప్రదేశాలుగా పరిగణిస్తారు. గ్రంథాలయ స్థలాన్ని మరింత చురుకైన మరియు శక్తివంతమైన ప్రదేశంగా ఎలా మార్చాలనే దానిపై మీ అభిప్రాయాలను తెలుపండి.*

***అభ్యసన ఫలితాలు :***

ఇటీవలే NCERT అభ్యసన ఫలితాలను అభివృద్ధి చేసింది. ఇవి పాఠ్యాంశాలను బట్టీకొట్టే విధానంలో చదువడాన్ని, మదింపు నుండి దూరంగా ఉంచడానికి ఉద్దేశించినవి. జ్ఞానం, నైపుణ్యాలు మరియు సామాజిక వ్యక్తిగత లక్షణాలు, వైఖరులలో మార్పుల పరంగా ఒక నిర్దిష్ట తరగతిలోని పిల్లలు సంవత్సరాంతానికి ఏమి సాధిస్తారో అర్థం చేసుకోవడానికి ఉపాధ్యాయులకు మరియు మొత్తం వ్యవస్థకు సహాయపడుతుంది. సామర్థ్య (అభ్యసన ఫలితం) ఆధారిత మూల్యాంకనం చేయడానికి దోహదపడుతుంది. అభ్యసన ఫలితాలు అనేవి ఒక నిర్దిష్ట తరగతి లేదా కోర్సు ముగిసేలోపు పిల్లలు పొందవలసిన జ్ఞానం మరియు నైపుణ్యాలను గురించి తెలియజేసేవి. ఇవి పిల్లల అభ్యసనాన్ని మెరుగుపరచడానికి, ఇందుకనుగుణంగా ఉపాధ్యాయులు అమలుచేయవలసిన బోధనాభ్యసన విధానాల గురించి తెలుసుకోవడానికి సహాయపడుతుంది. ఇవి ప్రక్రియ ఆధారితమైనవి మరియు విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధి దిశగా పిల్లల ప్రగతిని అంచనా వేయడానికి పరిమాణాత్మకతకు, గుణాత్మకతకు వీలుగా సూచికలను అందిస్తాయి. పరిసరాల విజ్ఞానంనకు సంబంధించిన రెండు అభ్యసన ఫలితాలు కింది ఉన్నాయి.

- వివిధ వయస్సుల ప్రజలకు, జంతువులు మరియు పక్షులకు ఆహారం యొక్క అవసరం, ఆహారము మరియు నీటి లభ్యత మరియు ఇంట్లో మరియు పరిసరాల్లో నీటి వినియోగం గురించి విద్యార్థులు వివరిస్తారు.

- కుటుంబ సభ్యుల పాత్ర, కుటుంబ ప్రభావాలు (లక్షణాలు, అలవాట్లు, అభ్యాసాలు, కలసి మెలసి జీవించాల్సిన అవసరం గురించి) అభ్యాసకుడు మౌఖిక / రాత / ఇతర పద్ధతులలో వివరిస్తాడు.

సమర్థత అనేది సంబంధిత సామర్థ్యాలు, నిబద్ధత, జ్ఞానం మరియు నైపుణ్యాల సమాహారంగా ఉంటుంది. ఇది ఒక వ్యక్తి ఒక పరిస్థితిలో సమర్థవంతంగా పనిచేయడానికి వీలు కల్పిస్తుంది. నైపుణ్యం వివిధ రకాల పరిస్థితుల్లో ఎవరైనా పనిచేయడానికి వీలు కల్పించే జ్ఞానం, నైపుణ్యాల యొక్క సమర్థతను సూచిస్తుంది.

పై అభ్యసన ఫలితాలను సాధించడానికి, అభ్యాసకులు వ్యక్తిగతంగా, జంటలుగా, సమూహాలు (గ్రూపులు)గా పనిచేయడానికి అవకాశాలు కల్పించాలి. వారు తమ చుట్టూ ఉండే పరిసరాలను పరిశీలించడాన్ని మరియు అన్వేషించడాన్ని ప్రోత్సహించాలి. వాటిని గురించి మౌఖికంగా/ రాతపూర్వకంగా / చిత్రలేఖనంతో / హావభావాలతో వ్యక్తపరచాలి, నమోదు చేయాలి. పిల్లలను పెద్దలతో చర్చించడానికి, వేర్వేరు ప్రదేశాలను సందర్శించడానికి, వారికి నచ్చిన అంశం గురించి సమాచారాన్ని సేకరించి, జట్టులో కనుగొన్న విషయాలను చర్చించడానికి అనుమతించాలి.

ఎలిమెంటరీ స్థాయిలోని అభ్యసన ఫలితాలు ప్రత్యేక అవసరాలుగల పిల్లలు (సి.డబ్ల్యు.ఎస్.ఎన్) మరియు వెనుకబడిన సమూహాలకు చెందిన పిల్లలతో సహా విద్యార్థులందరికీ సమర్థవంతమైన అభ్యసన అవకాశాలను అందించడానికి ఉద్దేశించినవి. విద్యాప్రమాణాలను వివిధ సబ్జక్టులకోసం రూపొందించారు. అభ్యసన ఫలితాలు ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో సహా విద్యార్థులందరూ వివిధ సబ్జక్టుల ద్వారా ఆశించే ఫలితాలు సాధించడం. వాటి బోధనాభ్యసన ప్రక్రియలతో ముడిపడి ఉంటుంది. వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లలకు కల్పించిన సదుపాయాలు కింది విధంగా ఉన్నాయి.

- బోధనాభ్యసన ప్రక్రియలో వారి భాగస్వామ్యాన్ని గమనిస్తూ, వారు ఇతర పిల్లల్లాగే అభివృద్ధి చెందడంలో సహకరించడం.
- **వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను మరియు అభ్యసన వాతావరణాన్ని సవరించడం.**
- **వేర్వేరు విషయాలను నేర్చుకోవడానికి అనుకూలమైన కృత్యాలను రూపొందించడం.**
- **వయస్సు మరియు అభ్యసన స్థాయిలకు అనుగుణంగా సమాచారం మరియు సామగ్రిని అందుబాటులో ఉంచడం.**
- **తరగతి గదుల సముచిత నిర్వహణ. ఉదా : తగినంత వెలుతురు ఉండేలా, అందరికీ వినిపించేలా శబ్దము, కాంతి మొదలైన వాటి గురించి జాగ్రత్త తీసుకోవడం.**
- **ఇన్ఫర్మేషన్ మరియు కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐ.సి.టి.), వీడియో లేదా డిజిటల్ రూపాలను ఉపయోగించడం ద్వారా అదనపు సహాయాన్ని అందించడం.**
- కదలడానికి ఉపయోగపడే పరికరాలు (చక్రాల కుర్చీ, చేతికర్రలు, వైట్‌కేన్) వినికిడి పరికరాలు, కళ్ళద్దాలు, విద్యాసంబంధమైన పరికరాలు (టేలర్ ఫ్రేమ్, అబాకస్) మొదలగువాటిని అందించడం.
- ప్రత్యేక అవసరాలుగల పిల్లల (సి.డబ్ల్యు.ఎస్.ఎన్.) బలాలు, బలహీనతలను గుర్తించి మిగిలిన పిల్లలకు తెలియజేయడం.

SCERT TELANGANA

- విద్యార్థులు విజయవంతంగా అసైన్‌మెంట్లను చేసేలా అదనపు సమయం కేటాయించడం మరియు తగిన విధానాన్ని ఎంపికచేయడం.
- విద్యార్థుల మాతృ భాషను గౌరవించడం, వారి సామాజిక – సాంస్కృతిక పరిసరాలకు అన్వయించడం. (ఉదా: సంప్రదాయాలు మరియు ఆచార వ్యవహారాలు మొదలైనవి)

> *అన్ని భేదాలను ఎలా తుడిచిపెట్టాలనేది సమస్య కాదు, కానీ అన్ని భేదాలను చెక్కు చెదరకుండా ఎలా ఐక్యం చేయాలనేది!*
>
> **– రవీంద్రనాథ్ ఠాగూర్**

## విద్యార్థులందరు అభ్యసనా ఫలితాలను సాధించడానికి అనువైన బోధనా విధానాలు

## సమ్మిళిత విద్యను అందించే తరగతిగదుల్లో ఉపాధ్యాయుల పాత్ర :

వికలాంగులు మరియు ఇతర అణగారిన వర్గాలకు చెందిన పిల్లలను కలుపుకొనిపోయేలా విద్యను అందించే ప్రక్రియలో భాగంగా, బడి వయస్సు గల పిల్లలందరికీ గుణాత్మకమైన విద్యను అందించడంలో ప్రస్తుతం అమలుచేస్తున్న ప్రక్రియలు ఎందుకు  సఫలీకృతం కావడం లేదు అనే విషయం గురించి క్లిష్టమైన విశ్లేషణ అవసరం. స్థానిక సందర్భాలలో ఇప్పటికే ఉన్న వనరులను మరియు వినూత్న పద్ధతులను గుర్తించడం, అభ్యసనంలో పాల్గొనడం మరియు నేర్చుకోవడంలో ఉన్న అడ్డంకులను కూడా పరిశీలించాలి. "జంతువుల పాఠశాల" (యానిమల్ స్కూల్) కథతో కూడిన చేతిప్రతులు (హ్యాండవుట్)లను వ్యక్తిగతంగా చదువండి. కథ తరువాత ఇచ్చిన ప్రశ్నల గురించి మొత్తం తరగతిలో మీ  అభిప్రాయాలను పంచుకోండి.

పిల్లలందరికీ ప్రభావవంతమైన మరియు సమ్మిళిత (సమీకృత) బోధన మంచిదని ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలి. ఇది పిల్లల యొక్క ప్రత్యేక బలాలు మరియు బలహీనతలను గమనించి, తద్వారా వారి వ్యక్తిగత అభ్యసన అవసరాలను తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. అభ్యసన ఫలితాలను పిల్లలందరూ సాధించడానికి వీలుగా అభ్యాసకులందరికీ సమర్థవంతమైన అభ్యసన అవకాశాలను కల్పించాలి. ఇందుకోసం ప్రత్యేక విద్యాబోధనా విధానాల నుండి సమ్మిళిత బోధనావిధానాలలోకి మారడం అవసరం. పిల్లలు పాఠశాలలో నేర్చుకొని విజయవంతం కావాలంటే వారి యొక్క సాంస్కృతిక వైవిధ్యాన్ని మాత్రమే కాకుండా, విభిన్నమైన సామాజిక మరియు ఆర్థిక నేపథ్యం మరియు పిల్లల శారీరక, మానసిక మరియు మేధోలక్షణాలలోని వైవిధ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలి (NCF-2005).

### జంతువుల పాఠశాల – విశ్లేషణ కొరకు ఒక కథ [2]

ఒకానొక కాలంలో జంతువులు "నూతన ప్రపంచం" యొక్క సమస్యలను తీర్చడానికి వీరోచితంగా ఏదైనా చేయాలని నిర్ణయించుకొని, ఒక పాఠశాలను నెలకొల్పాయి.

- పరుగెత్తడం, చెట్లు ఎక్కడం, ఈతకొట్టడం మరియు ఎగరడం వంటి కార్యకలాపాలతో కూడిన పాఠ్యప్రణాళికను అవి స్వీకరించాయి.
- పాఠ్యాంశాల నిర్వహణను సులభతరం చేయడానికి అన్ని జంతువులూ అన్ని సబ్జెక్టులను తీసుకున్నాయి.

[2] An adaptation of George Reavis' fable, "The Animal School", originally written in 1940, when he was superintendent of the Cincinnati Public Schools.



SCERT TELANGANA

- నిజానికి బాతు తన శిక్షకుని కంటే బాగా ఈదగలదు. కానీ తాను ఎగరడంలో మాత్రమే ఉత్తీర్ణత సాధించింది. పరుగెత్తడంలో మాత్రం చాలా పేలవ ప్రదర్శన చేసింది. పరుగులో వెనుకబడడంవల్ల పాఠశాల సమయం పూర్తయిన తరువాత కూడా ఉండాల్సివచ్చింది. పరుగును నేర్చుకోవడం కోసం ఈతను కూడా వదలుకోవలసి వచ్చింది.
- ఈ విధంగా చేయడం వల్ల కాలివేళ్ళ మధ్య చర్మం కలిగిన బాతు పాదాలు పాడయ్యి, ఈతలో సగటు మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. కానీ పాఠశాలలో సగటు మార్కులతో ఉత్తీర్ణత చెందడం ఆమోదయోగ్యం కావున బాతు తప్ప మరెవరూ దాని గురించి  ఆందోళన చెందలేదు.
- కుందేలు పరుగెత్తడంలో తరగతిలో అందరికంటే పై స్థానంలో ఉంది. కానీ ఈతలో చాలా కష్టించి పనిచేయడం వల్ల నాడీ వ్యవస్థ విచ్ఛిన్నమైంది.
- ఉడుత చెట్లు ఎక్కడంలో అద్భుతమైన శక్తిని కలిగి ఉంది. కానీ దానికి బోధించే ఉపాధ్యాయుడు చెట్లు ఎక్కడం గురించిన పాఠాలను అత్యున్నత స్థాయి నుండి కాకుండా ప్రారంభస్థాయి నుండి మొదలుపెట్టడం వల్ల చెట్లు ఎక్కడంలోని ఆసక్తిని కోల్పోయింది. మరింత మానసికంగా మరియు శారీరకంగా ప్రభావితం చేయబడటం వల్ల చెట్లు ఎక్కడంలో 'సి' గ్రేడును, పరుగుపందెంలో 'డి' గ్రేడును సాధించింది.
- గద్ద ఒక సమస్యాత్మక విద్యార్థి కావడంవల్ల తీవ్రమైన క్రమశిక్షణ చర్యలకుగురైనాడు. చెట్లు ఎక్కే తరగతిలో పై స్థాయికి చేరుకోవడం ద్వారా అందరినీ జయించాడు కానీ, అతడు అక్కడికి చేరుకోవడానికి తనదైన మార్గాన్ని ఉపయోగించమని ఆదేశించడంతో అతను ఇష్టపడలేదు.
- సంవత్సరం చివరలో ములుగు చేప / తమ్మరి చేప ఈత బాగా కొట్టగలిగి, మరియు కొంచెం పరుగెత్తగలిగి, కొంచెం ఎగురగలిగి, కొంచెం చెట్లు ఎక్కువగలిగి, అత్యధిక సగటును సాధించి విజేతగా నిలిచింది.
- ప్రేరీ కుక్కలు పాఠశాల బయట ఉండి, విద్యాప్రణాళికలో తవ్వడం మరియు బొరియలు తీయడం వంటి అంశాలను చేర్చలేదని నిర్వహకులతో పోరాడాయి.

## కృత్యపత్రం

**కింది అంశాల గురించి అభిప్రాయాలను పంచుకోండి**

- జంతువులన్నీ ఒకే సబ్జెక్టులను ఎందుకు తీసుకున్నాయి? దీనివల్ల వాటికి ప్రయోజనం చేకూరిందా?
- అన్ని విషయాలలో సగటుకలిగి ఉండటం పాఠశాలల్లో ఆమోదయోగ్యమే! కానీ, ఇది జంతువులన్నింటికీ సరిపోతుందా?
- ఉడుత చెట్టుపై నుండి కిందికి దిగడానికి ఎందుకు అనుమతించలేదని మీరు అనుకుంటున్నారు?
- గద్దను సమస్యాత్మక విద్యార్థిగా ఎందుకు భావించారు?
- ప్రైరీ కుక్కలు తవ్వడాన్ని మరియు బొరియలు తీయడాన్ని విద్యాప్రణాళికలో చేర్చాలని ఎందుకు కోరుకున్నాయి?



SCERT TELANGANA

పాఠశాలల్లో విద్యార్థులు వివక్షతకు గురౌతున్నామనే భావనకు లోనుకాకూడదు, భయం ఉండకూడదు, శారీరకంగా దండించడం, దూషించడం, వేధించడం వంటివి ఉండకూడదు. అలాగే, ఉపాధ్యాయులు తమ బోధనాభ్యసన కృత్యాలు మరియు బోధనా పద్ధతులను పిల్లలందరూ బోధనాభ్యసన ప్రక్రియల్లో సమానంగా పాల్గొనే విధంగా ప్రణాళిక చేసుకోవాలి. విద్యార్థి విసుగు, భయం లేదా ఒంటరితనాకి గురికాకుండా హాయిగా, ఆనందంగా ఉన్నామనే భావనకలిగించేలా తరగతి గది వాతావరణం మారుతుంది. ప్రతి విద్యార్థి విద్య గురించిన ప్రాథమిక హక్కును పొందేలా, సురక్షితమైన మరియు సమగ్రమైన వాతావరణాన్ని బడిలో కల్పించడం చాలా అవసరం.

విద్యార్థులందరూ వారు ఉన్న సమాజంలోని పాఠశాలలో చేరడానికి హక్కును కల్గి ఉన్నారు. తోటివారు మరియు ఉపాధ్యాయులు తమను స్వాగతించడాన్ని ఇష్టపడుతారు. వైయక్తిక శిక్షణ కంటే సమ్మిళిత శిక్షణ అనేది సౌకర్యాల కల్పనలో ఖరీదుతో కూడినప్పటికీ, అది విద్యాపరంగానూ మరియు సామాజిక పరంగాను అత్యంత ప్రభావవంతంగా ఉంటుందని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. పిల్లలందరూ విద్యావంతులైనపుడే ప్రయోజనం పొందుతారు. ఇది సమ్మిళిత విద్య మూలసూత్రం. పిల్లలకు అభ్యసన అవసరాలు తీర్చేలా నాణ్యమైన బోధనను అందించడానికి పాఠశాలలు మరియు ఉపాధ్యాయులు బాధ్యతలను స్వీకరించాలి. విద్యార్థులు సాధించిన ప్రగతిలోని లోపాలను గురించి వివరణలు కోరినపుడు, విద్యార్థులలో లోపాలు కాకుండా, బోధనాభ్యసన ప్రక్రియలో, అభ్యసన పరిస్థితులు కల్పించడంలో గల లోపాలను పరిగణనలోకి తీసుకోవడానికి ఉపాధ్యాయుడు సిద్ధంగా ఉండాలని ఎల్లప్పుడూ గుర్తించుకోవాలి. విద్య యొక్క పూర్తి ఉద్దేశ్యం సమ్మిళిత పాఠశాలలను నెలకొల్పడంతోపాటు సమ్మిళిత సమాజాలను కూడా ఏర్పాటుచేయడం అని మనం అర్థం చేసుకోవాలి.

**చర్చనీయాంశాలు :**

- *పిల్లలందరూ సాధారణ పాఠశాలలకు హాజరుకావడానికి గల ఇతర కారణాల గురించి మీరు ఆలోచించగలరా?*
- *విద్యార్థులందరూ కలిసి విద్యను అభ్యసించడం అనేది సమ్మిళిత సమాజాన్ని నిర్మించడంలో ఎలా సహాయపడుతుందో చిన్న చిన్న జట్లలో చర్చించండి.*

నియతంగా మరియు అనియతంగా వారి స్వంత సామాజిక పరస్పర చర్యల ఫలితంగా ఉపాధ్యాయులు అనుకోకుండా లింగ ఆధారిత వైఖరులను ప్రేరేపిస్తారు. కాబట్టి ఉపాధ్యాయులందరూ తరగతి గదుల్లోకి ప్రవేశించినపుడు వారి స్వంత పక్షపాతాలను, నమ్మకాలను వదిలివేయాలి. బాలికలు, ముఖ్యంగా ఎస్.సి. మరియు ఎస్.టి. వంటి అట్టడుగు వర్గాలవారు తమ స్వంత అభ్యసన పరిసరాల నుండి వేరుచేయబడ్డారని భావిస్తారు. ఎందుకంటే, పాఠ్యాంశాలలో ఉండే సారాంశాన్ని గుర్తించలేకపోవడం, పాఠ్యపుస్తకాల్లో కూడా ఒకే పక్షపాతంతో కూడిన మూసపోసిన విషయాలు ఉండటం, స్త్రీల పాత్రలు స్తబ్ధంగా ఉన్నట్లు పురుషుల పాత్రలు చాలా చురుకైనవిగా ఉన్నట్లు చూపడం, విధులు మరియు బాధ్యతలు లేదా ఏవైనా పనులను అప్పగించడంలో ఉపాధ్యాయుల వివక్షాపూరిత వైఖరి, అవమానకరమైన భాషను ఉపయోగించడం మొదలైనవి కారకాలుగా ఉంటాయి. ఇటువంటి వైఖరుల వల్ల వారి ఆత్మగౌరవం సన్నగిల్లడం మరియు ఒంటరితనానికిలోనైన భావనను కలిగిస్తాయి. ఇది తరగతి గదిలో వారు పాల్గొనే స్థాయిని ప్రభావితం చేస్తుంది. కావున ఇలాంటి పరిస్థితులల్లో ఉపాధ్యాయులు అర్థవంతమైన పాత్రను పోషించాల్సి ఉంటుంది. పిల్లలందరూ బోధనాభ్యసనలో పాల్గొనేలా బోధనాభ్యసన వాతావరణాన్ని ఉపాధ్యాయులు కల్పించాలి. బాలికలందరూ అభ్యసన ప్రక్రియలో చురుకుగా పాల్గొనేలా చూడాలి. ఉపాధ్యాయులు మొదట పాఠశాల కార్యక్రమాలన్నింటిలో గల లింగ వివక్షతను గుర్తించి, ఆ తరువాత తరగతి గదిలో మరియు తరగతిగది వెలుపలి కార్యక్రమాల గురించి ప్రణాళిక చేసి అమలుచేయాలి. ఇలాంటి ప్రయత్నాలు బాలికలతో సహా



SCERT TELANGANA


విద్యార్థులందరూ తమ అభిప్రాయాలను, అనుభవాలను పంచుకోవడానికి, ఇప్పటికే ఉన్న పక్షపాతాలను మరియు మూస పద్ధతులను గురించి ప్రశ్నించడానికి, చర్చల ఆధారంగా తగిన పరిష్కారాలను కనుగొనే వీలు కల్పించే వాతావరణాన్ని సృష్టిస్తాయి.

**చర్చనీయాంశాలు :**

- *లింగ వివక్షత లేకుండా విద్యార్థులందరితో కలిసిమెలసి పనిచేసే ప్రవర్తనను పెంపొందించడానికి ఉపాధ్యాయుడు ఏమి చేయవచ్చో గ్రూపులలో చర్చించండి.*

**పాఠశాల ఏర్పాట్లు / రూపకల్పన**

**సమ్మిళిత విద్య**




- పిల్లలకు సరిపోయే విధంగా వ్యవస్థను మార్చడం.
- పిల్లలు విభిన్నంగా ఉంటారని అంగీకరించడం.
- అందరూ పిల్లలు నేర్చుకోగలరని నమ్మడం.
- వేర్వేరు సామర్థ్యాలు, జాతులు, వయస్సులు, లింగాలు, నేపథ్యాలను కలిగి ఉంటారని గుర్తించడం.

## ఉపాధ్యాయుల నైపుణ్యాలు

***వైవిధ్యాన్ని అంగీకరించడం మరియు బోధనతో మమేకం చేయడం***

- ***అభ్యాసకులలో ఉన్న వైవిధ్యాలను గుర్తించడంపై సున్నిత దృక్పథం కలిగిఉండడం*** – వారి బలాలు, బలహీనతలను తెలుసుకోవడం, వారి అభిరుచులను మరియు ఆసక్తులను, వారి యొక్క వైకల్యాలను గురించి తెలుసుకోవడం.
- ***అభ్యాసకులలో సామాజిక – సాంస్కృతిక, సామాజిక ఆర్థిక మరియు శారీరక వైరుధ్యాలను అంగీకరించడం*** – సామాజిక / సాంఘిక పరిసరాలు, సాంప్రదాయ మరియు సాంస్కృతిక పద్ధతులు, వారి ఇంటి వద్ద మరియు పరిసరాలలోని పరిస్థితులను గురించి అర్థం చేసుకోవడం.
- ***వైవిధ్యాలను ప్రశంసించడం మరియు వాటిని వనరుగా స్వీకరించడం*** – విద్యార్థుల యొక్క వైవిధ్యమైన సందర్భాలను మరియు జ్ఞానాన్ని బోధనాభ్యసన ప్రక్రియల్లో వినియోగించడం.

సమ్మిళిత విద్య మరియు RPWD చట్టం 2016 (రైట్స్ ఆఫ్ పీపుల్స్ విత్ డిసెబుల్డ్ చట్టం–2016) ఇటీవల అమలులోకి వచ్చిన ఆర్.పి.డబ్ల్యు.డి. చట్టం 2016ను దివ్యాంగన్ అధికార్ కానూన్–2016 అని హిందీలో పిలుస్తారు. ఇది సమ్మిళిత విద్యను ప్రోత్సహిస్తుంది. ఇది సమ్మిళిత విద్యను ఈ విధంగా నిర్వచించింది. – సమ్మిళిత విద్య అనగా వైకల్యాలు లేని మరియు వైకల్యాలు గల విద్యార్థులందరూ కలిసి నేర్చుకునే బోధనా విధానం, రకరకాలైన వైకల్యాలు కలిగిన విద్యార్థులందరూ కలిసి నేర్చుకునేలా బోధనాభ్యసన ప్రక్రియలను కల్పించడం.

**(సెక్షన్ 1 మీ. – ఆర్.పి.డబ్ల్యు.డి. చట్టం – 2016)**

SCERT TELANGANA

- ***విభిన్న అభ్యసన అవసరాలను గ్రహించి, వ్యవహరించేలా తదాత్మీకరణం చెందడం*** – అభ్యసన శైలులను పరిగణనలోనికి తీసుకొని, తదనుగుణంగా స్పందించడం.
- ***అభ్యాసకులకు పలు అవకాశాలను కలిపించేలా వనరులను సమీకరించే సామర్థ్యం*** – ముద్రణ మరియు డిజిటల్ రూపాల్లో వివిధ వనరులను గుర్తించడం మరియు ఉపయోగించడం, పరిసరాలలో దొరికే తక్కువ ఖర్చుతో కూడిన సామగ్రి, కళాఖండాలు, అభ్యసనకు దోహదపడే సమీపంలోని ప్రదేశాలు, సహాయక మానవ వనరులను గుర్తించి వాటిని ఉపయోగించడం.
- ***సాంకేతికతను అభ్యసనలో జోడించడం*** – వివిధ రకాల యాప్‌లను ఉపయోగించడం, ఉదాహరణకు, google art and culture, google sky, google earth. నిర్దిష్ట విషయానికి సంబంధించిన యాప్‌లు: geogebra, tux of math and google speak.
- **వ్యక్తుల మధ్య పరస్పర సంబంధాలు మరియు అంతర్గత నైపుణ్యాలు / జీవన నైపుణ్యాలతో వ్యవహరించడం** – వినడం, ప్రతిస్పందించడం, చర్చలను ప్రారంభించడం మరియు నిర్వహించడం, సానుకూల దృక్పథం, శరీర స్వరూపం, హావభావాలు.

**చర్చనీయాంశాలు :**

- *వైవిధ్యానికి అనుగుణంగా మీరు బోధించేటప్పుడు ఈ నైపుణ్యాలలో దేనినైనా మీరు వినియోగించారా?*
- *మీ తరగతిలోని విద్యార్థులందరూ అభ్యసన ప్రక్రియల్లో సమానంగా పాల్గొనడాన్ని ప్రోత్సహించడానికి మీరు ఎలాంటి బోధనా నైపుణ్యాలను ఉపయోగిస్తారు?*

### *లింగ సున్నితత్వ విద్య :*

ప్రాథమిక జ్ఞాన నిర్మాణంలో ఉండే అనేకమైన అవరోధాలలో లింగ సున్నితత్వం (లింగ వివక్ష లేకుండా చూడటం) ఒక ముఖ్యమైన సమస్య అని మనందరికీ తెలుసు. లింగసున్నితత్వం అనే ముఖ్యమైన బోధనా అవరోధాన్ని ఉపాధ్యాయులు తమ బోధనాభ్యసన ప్రక్రియలో మిళితం చేయాలి. సానుకూల వైఖరి మరియు చర్యల ద్వారా ఉపాధ్యాయులు సౌకర్యకర్తలుగా వ్యవహరించాలి. వివిధ సాంఘికీకరణ ప్రక్రియల ద్వారా లింగ మరియు మూస ధోరణులను తెలుసుకోవడంలో విద్యార్థులకు సహాయపడాలి. విద్యాప్రణాళిక మరియు పాఠ్యప్రణాళిక బోధనాభ్యసన ప్రక్రియల్లో లింగవివక్షతతో కూడిన అంశాలను ఉపాధ్యాయులు గుర్తించాలి. పాఠ్యాంశాలలో ఇచ్చిన విషయంలో స్త్రీ, పురుష పాత్రలకు కేటాయించిన పాత్రలకు సంబంధించిన పక్షపాతాన్ని గుర్తించాలి. బాషాపక్షపాతాన్ని గమనించాలి. రాజకీయ, సామాజిక మరియు ఆర్థిక ప్రక్రియలతో సహా అన్ని రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని గుర్తించాలి.

SCERT TELANGANA

## వివిధ సబ్జెక్టుల బోధనాభ్యసన ప్రక్రియల్లో సమ్మిళిత విద్యను ప్రోత్సహించడం :

"నేనే ఒక అభ్యాసకుడిని" అనే ఆరు వాక్యాలను చదువండి. మరియు మీరు వ్యక్తిగతంగా పనిచేస్తూ, వాటిని పూర్తి చేయండి.

**నేనే ఒక అభ్యాసకుడిని [3]**

**వ్యక్తిగతంగా పనిచేస్తూ కింది వాక్యాలను పూర్తిచేయండి.**

నేను నెమ్మదిగా నేర్చుకుంటాను. ఎప్పుడంటే ____________________

____________________________________________

____________________________________________

నేను వేగంగా నేర్చుకొంటాను ఎప్పుడంటే ____________________

____________________________________________

____________________________________________

పాఠ్యపుస్తకాల నుండి నేర్చుకోవడమనేది ____________________

____________________________________________

____________________________________________

గ్రూపులు (తోటివారు) నుండి నేర్చుకున్నది ఏమిటంటే __________

____________________________________________

____________________________________________

నేను ఒకరి నుండి చాలా బాగా నేర్చుకున్నాను. వారు ఎవరంటే __________

____________________________________________

____________________________________________

నేను నేర్చుకోవడాన్ని ఆనందించాను. ఎప్పుడంటే ____________________

____________________________________________

____________________________________________

ప్రతి వాక్యం గురించి మీ యొక్క అభిప్రాయాలను పెద్ద సమూహాలలో పంచుకోండి. విజయవంతంగా నేర్చుకోవడానికి మనందరికీ మన స్వంత ప్రాధాన్యత ఉందని స్పష్టంగా తెలుస్తుంది. పై అభ్యాసాన్ని మీ తరగతిలోని విద్యార్థులతో కూడా చేయించినపుడు, అభ్యాసకులుగా వారి గురించి మరింత తెలుసుకోవడానికి మరియు తదనుగుణంగా బోధనను ప్రణాళికాబద్ధం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. దీని కొరకు విద్యార్థులను పై వాక్యాల గురించి రాయమనడంగానీ, లేదా మౌఖికంగా ప్రతిస్పందించమని గానీ అడగవచ్చు.

### *భాషాబోధనలో సమ్మిళిత శిక్షణ :*

కొంత మంది పిల్లలకు బాషను నేర్చుకోవడంలో కొన్ని నిర్దిష్టమైన ఇబ్బందులు ఉండి ఉండవచ్చు. ఆ ఇబ్బందులను అధిగమించడానికి ఉపాధ్యాయులు తగిన వ్యూహాలను అనుసరించాల్సి ఉంటుంది.

- పిల్లలందరికీ ప్రయోజనం చేకూర్చేలా వారి నిజజీవిత పరిస్థితులను పాఠ్యాంశాలలో చేర్చవచ్చు.
- ఏ ప్రాంతంలోనైనా ఒకటి కంటే ఎక్కువ భాషలు మాట్లాడుతున్నట్లయితే, ఎక్కువ మంది ఇష్టపడి మాట్లాడే (మెజారిటీ) భాషను ఎంపిక చేసుకోవచ్చు.

[3] Adapted from UNESCO Teacher Education Resource Pack: Special Needs in the Classroom



SCERT TELANGANA

- సంకేత భాష మరియు బ్రెయిలీ లిపిలను గురించి విద్యార్థులందరికీ అవగాహన పరుస్తూ, వాటి పట్ల సున్నిత దృక్పథం కలిగేటట్లు చేయడం.
- మాట్లాడే భాషను ఉపయోగించడంలో ఎదురయ్యే ఇబ్బందులను భర్తీ చేయడానికి ప్రత్యామ్నాయ ప్రసార (కమ్యూనికేషన్) వ్యవస్థలను తెలుసుకోవడం.
- రాతలో ఇబ్బందులను ఎదుర్కొనే పిల్లల కొరకు ICT ని ఉపయోగించడం.
- కొంతమంది పిల్లలకు రాతపూర్వక సమాచారాన్ని వివరించటానికి సహాయం అవసరం.
- సుదీర్ఘమైన వ్యాసాలకు, దృశ్యపరికరాల ద్వారా నేర్చుకునేటప్పుడు ఎక్కువ సమయం కేటాయించడం మరియు వ్యక్తిగతంగా శ్రద్ధను చూపడం అవసరం. బ్రెయిలీ లిపిలో ఉండే లిపిని చదువడం, గుర్తుంచుకోవడం మరియు వాక్యాలను, పదాలను సమూహంగా చేసి సంశ్లేషణ చేయడం వంటివి అంతసులభం కాదు. కావున దృష్టి సంబంధమైన వైకల్యం కలిగిన విద్యార్థులు అటువంటి బ్రెయిలీ లిపిలో ఉండే సమాచారాన్ని చదివేటప్పుడు వారికి మరింత సమయం అవసరం.
- ఉపాధ్యాయులు మరియు వినికిడి లోపం ఉన్న పిల్లలతో పనిచేసే ఇతరులు, నూతన పదజాలాన్ని అర్థంచేసుకోవడం, పదాల మధ్య ఉండే భేదాలను గుర్తించడం మరియు పదాల యొక్క బహుళ అర్థాలను గ్రహించడం అర్థం చేసుకోవడం కోసం వారికి అవసరమైన మద్దతును అందించాలి.
- వాక్యాలను వ్యాకరణపరంగా మరియు సరైన అర్థం వచ్చేటట్లుగా తయారుచేయడం కొద్దిమంది పిల్లలు చాలా కష్టంగా భావిస్తారు. వ్యాకరణ వినియోగం (భూతకాలం, విభక్తులు, కర్తరి (Active Voice) కర్మణి (Passive) వాక్యాల తయారీ) కూడా కొన్ని సవాళ్ళను కలిగిస్తుంది. వాక్యనిర్మాణం, ఆలోచనలు మరియు భావనల మధ్య సంబంధం కలిగించడం, ఆలోచనలను క్రమపద్ధతిలో ఉంచడం, పదబంధాలను అవగాహన చేసుకోవడం, వాటిని ఉపయోగించడం మీద ఉపాధ్యాయులు దృష్టిపెట్టాలి.
- బుద్ధిమాంద్యం గల పిల్లలతో పనిచేసే ఉపాధ్యాయులు మరియు ఇతరులు, మౌఖిక భాష (వినడం, ఆలోచనలను వ్యక్తపరచడం / లేదా మాట్లాడటం) మరియు ఉచ్చారణ (సరళంగా మరియు పొందికగా మాట్లడే సామర్థ్యం) చదువడం (డీకోడింగ్, శాబ్దిక పరిజ్ఞానం, పదాల గుర్తింపు) గురించి వారికి సహాయం అందించాలి. విద్యార్థులు పదాలు దాటవేయడం, చదువుతున్న వాక్యాలను మరచిపోవడం, ఒక పదానికి బదులు మరొక పదాన్ని పలుకడం, భాషలో ఉన్న జాతీయాలు, సామెతలు, నుడికారాలు మొదలగు వాటిని అవగాహన చేసుకోవడంలోని సమస్యలను గుర్తించి సహాయంచేయాలి.
- భాషను పూర్తిగా అవగాహన చేసుకోవడం (కొత్త పదజాలం, వాక్యనిర్మాణం, ఒకే పదానికి విభిన్న అర్థాలు, భావనలు ఉండటం)లో ప్రధానంగా వేగంగా ఏదైనా ఒక విషయాన్ని చెప్పేటప్పుడు, తరగతి నోట్సును రాసేటపుడు వారు ఇబ్బందులు ఎదుర్కొనవచ్చు. కొంతమంది పిల్లలు – ఆలోచనలను క్రమబద్ధీకరించుకునేటపుడు, పునర్విమర్శలు చేసేటపుడు, పదాలను ఉచ్చరించేటపుడు / లేదా ఒక కథను క్రమపద్ధతి ప్రకారం చెప్పేటప్పుడు మరియు కంటి –చేతి సమన్వయంతో చేసే కృత్యాలు చేస్తున్నప్పుడు, రాతపని (అస్పష్టమైన చేతివ్రాత, తరచుగా స్పెల్లింగ్ లోపాలు) వంటి కార్యకలాపాలు చేసేటపుడు ఇబ్బందులు ఎదుర్కొంటారని ఉపాధ్యాయులు గుర్తించుకోవాలి.



SCERT TELANGANA

***గణిత బోధన సమ్మిళిత శిక్షణ :***

విద్యార్థులు జ్ఞానాన్ని పొందడంలో గల ఇబ్బందులను అధిగమించడానికి భాషను సరళీకృతం చేయడం, మూర్త వస్తువులను ఉపయోగించడం జ్యామితీయ భావనలు బోధించడానికి అభ్యసన సామాగ్రిని ఉపయోగించడం, సమస్యలను సాధించేటపుడు గణనలు తయారుచేయడం వంటి కార్యక్రమాలను చేపట్టాలి. గ్రాఫ్ పట్టికలు లేదా బార్ చార్టుల ద్వారా డేటాను వివరించడంలో పిల్లలకు మరింత సహాయం అవసరం కావచ్చు. మౌఖిక లెక్కలను సాధించేటపుడు లేదా మనోగణితానికి సంబంధించిన గణనలు చేసేటప్పుడు కొంత మంది విద్యార్థులకు సహాయం అవసరం కావచ్చు. పరిమాణాత్మక మరియు అమూర్త భావనలు అర్థం చేసుకోవడంలో అవరోధాలను అధిగమించడానికి ICTని ఉపయోగించవచ్చు.

- దృష్టి లోపం గల పిల్లలతో పనిచేసే ఉపాధ్యాయులు మరియు ఇతరులు వారిలో ప్రాదేశిక / అంతరాల (spatial) భావనలు అభివృద్ధి చేయడానికి మరియు వాటి మధ్య సంబంధం ఏర్పాటు చేయడం, త్రిమితీయ వస్తువులను ద్విమితీయ వస్తువులుగా మార్పుచేయడం, గణితంలో ఉపయోగించే ప్రత్యేక గుర్తులను ఉపయోగించే నైపుణ్యం పెంపొందించడానికి సహాయాన్ని అందించాలి. ఈ పిల్లలు గణితంలో ముద్రించిన అంశానికి సంబంధించిన ఆడియో రికార్డింగ్‌లను వివరించడంలో (ఉదాహరణకు – సమీకరణాలు) ఇబ్బందులు ఎదుర్కొంటారు. ప్రాదేశిక అమరిక, కలర్ కోడింగ్ వల్ల బ్రెయిలీ లిపిలో ఇచ్చిన అంశాన్ని చదువడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. గణితానికి సంబంధించిన నెమెత్ (Nemeth) లేదా ఇతర ఏవైనా కోడ్‌ను నేర్చుకోవడంలో ఇబ్బంది తొలగించడానికి వారికి అదనపు సహాయాన్ని అందించాలి.
- వినికిడి లోపం ఉన్న పిల్లలతో పనిచేసే ఉపాధ్యాయులు మరియు ఇతరులు వారికి మద్దతు ఇవ్వాలి భాషాపరమైన అభివృద్ధిలో అలసత్వం అనేది సాధారణ పదజాలం మరియు గణితం యొక్క సాంకేతిక పదజాలం (విలోమం, రేఖీయ మొదలైన పదాలు), పదజాలం అర్థం చేసుకోవడం (గణితం సమస్యల యొక్క అర్థాన్ని వివరించడంలో అనేక పదాలు ఉపయోగించడం, వడ్డీ, పట్టిక, అప్పు, కోణం, ఘనపరిమాణం, శక్తి, బిందువు, మొదలైన బహుళ అర్థాలతో కూడిన పదాలను వేరు చేయడం)లోని ఇబ్బందులను తొలగించాలి. విద్యార్థులు లిప్‌రీడింగ్ చేసే సందర్భాలలో కొన్ని గణిత పదాలు (tens and tenths, sixty and sixteen మొదలైనవి) మధ్య తేడాను గ్రహించడంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటారు. సమస్యలను సాధించడంలో సరియైన సమాచారాన్ని ఎన్నుకోవడానికి మరియు సరియైన ప్రక్రియలను అనువర్తించడానికి, మనం ఎన్నుకునే జ్ఞానాత్మక రంగానికి చెందిన వ్యూహాల వల్ల వారు సమస్యలను ఎదుర్కొంటారు.
- బుద్ధిమాంద్యం గల పిల్లలు సంఖ్యాక్రమాలను గుర్తించడం, క్రమ పద్ధతిలో సమస్యను సాధించడం, స్థానవిలువలు వంటి విషయాల్లో సమస్యలు ఎదుర్కొంటారు. గణితంలో గణనలు, సంఖ్యలను తారుమారు చేయడం, సమస్యలను చూసి రాయడం, '+' మరియు '×' వంటి గణిత గుర్తులను గుర్తించడంలో గందరగోళం, వివిధ గణిత ప్రక్రియల వరుసక్రమాన్ని గుర్తించడంలో ఇబ్బందులు స్పష్టంగా కనిపిస్తాయి. బీజగణితం, పూర్ణ సంఖ్యలు వంటి అమూర్త భావనలను సంపూర్ణంగా అర్థంచేసుకోవడంలో, జ్యామితిలో ఉన్న వివిధ ఆకారాలను గుర్తించడంలో, రాత సమస్యలను (పద సమస్యలు) అవగాహన చేసుకోవడంలో పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటారు.

### పరిసరాల విజ్ఞానం మరియు విజ్ఞాన శాస్త్రం బోధనలో సమ్మిళిత విద్య :

విజ్ఞానశాస్త్రంలో కొంతమంది విద్యార్థులు తరగతి లోపల మరియు తరగతి బయట జరిగే కార్యకలాపాలు, ప్రయోగాలు చేసే సందర్భాలలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. చేతితో చేసే పనులకు సంబంధించిన నైపుణ్యాల గురించి సహకారం అవసరం కావచ్చు. ప్రత్యామ్నాయ పద్ధతులు లేదా వారికి సరిపోయే కృత్యాలు, అవసరమయ్యే సామగ్రి, ఐ.సి.టి.ని ఉపయోగించడం, పెద్దవారు లేదా తోటివారి సహాయం, అదనపు సమయం కేటాయించడం, సులభంగా అర్థంగాని పాఠాలలో వారికి సహాయం చేయడం వంటి కార్యక్రమాల ద్వారా వారికి ప్రయోజనం చేకూరుతుంది.

- దృష్టిలోపం గల పిల్లలతో పనిచేసే ఉపాధ్యాయులు లేదా ఇతరులు, నల్లబల్లపై రాసిన సమాచారం, ప్రదర్శనలు, ఒక వస్తువు గురించి వివరించడం, గ్రాఫిక్స్ మరియు చిత్రాలు, ప్రయోగాలు, శారీరక, భద్రత, మూర్తమైన మరియు కఠినతరమైన అంశాలను దృశ్య సంబంధమైన విషయాలుగా వారికి అందజేసినపుడు, వాటిని అర్థం చేసుకోవడంలో సహాయాన్ని అందించాలి. వీటికొరకు మరికొంత అదనపు సమయం కూడా అవసరం కావచ్చు.
- వినికిడి లోపం ఉన్న పిల్లలు అమూర్త పదాలను అర్థం చేసుకోవడంలో మరియు అమూర్త భావనల మధ్య సంబంధాలను అవగాహన చేసుకోవడంలో మద్దతు అవసరం. కిరణజన్య సంయోగక్రియ, ఆవాసాలు, సూక్ష్మజీవులు వంటి సైన్సు భావనలను దృశ్యరూపంలో చూపించనట్లయితే వారు అవగాహన చేసుకోవటం కష్టం. ఒకే మితి (డైమెన్షన్) కలిగి ఉన్న వస్తువులను పోల్చడం (ఉదా: పరిమాణం) కంటే ఒకటి కంటే ఎక్కువ మితులు (డైమన్షన్స్) (ఉదాహరణకు ఎక్కువ మితులు ఉన్న వస్తువుల మధ్య సంఖ్య, పరిమాణం, ఆకారం, రంగుల ఆధారంగా)ఉన్న వస్తువులను పోల్చడం చాలాకష్టం.
- బుద్ధి మాంద్యం గల పిల్లలకు సరైన అవగాహన కోసం విజ్ఞానశాస్త్రం యొక్క సాంకేతిక భాషను అర్థంచేసుకోవడం మరియు భావనల మధ్య (ఉదాహరణకు, ఒత్తిడి మరియు శక్తి మధ్య) అర్థవంతమైన అనుసంధానాన్ని ఏర్పరచడం అవసరం. అమూర్త భావనలు, ప్రణాళిక, నిర్వహణ, క్రమాలు మరియు సాధారణీకరించడం మొదలైనవి అవగాహన చేసుకోవడంలో వారికి సహాయం అవసరం. సైన్సు ప్రయోగాలు చేస్తున్నప్పుడు తోటివారితో కలిసి పనిచేస్తున్నప్పుడు పొందే సహాయం బాగా పనిచేస్తుంది.

### సాంఘికశాస్త్రాల బోధనలో సమ్మిళిత విద్య :

పరిసరాల విజ్ఞానం మరియు సాంఘిక శాస్త్రాలలో అభ్యసన ఫలితాలు సాధించడానికి కొంతమంది పిల్లలకు ముద్రించిన అంశాలను గుర్తించడానికి ఆడియో టేపులు, DAISY పుస్తకాలు (ముద్రిత పుస్తకాలను ప్రత్యామ్నాయంగా ఉండే ఆడియో పరికరాలు); రాతపనిలో సహకరించడానికి ప్రత్యామ్నాయ కమ్యూనికేషన్ పద్ధతులైన ICT లేదా ప్రసంగం; దృశ్య రూపంలో సమాచారాన్ని నిర్వహించడానికి అవసరమయ్యే కంటెంట్ మరియు కృత్యాలు, విద్యాసంబంధమైన సామాగ్రి వినియోగించడం; మరియు వివిధ భౌగోళిక అంశాలు, లక్షణాలు మరియు పర్యావరణాన్ని అర్థంచేసుకోవడానికి కొంత సహాయం అవసరమవుతుంది. స్పర్శద్వారా గుర్తించగలిగే రేఖాచిత్రాలు / పటాలు, మాట్లాడే పుస్తకాలు, దృశ్యశ్రవణ పరికరాలు, బ్రెయిలీ పుస్తకాలు మొదలైన వనరులను ఉపయోగించవచ్చు.



SCERT TELANGANA

- భౌగోళిక అంశాలకు సంబంధించిన పదాలు మరియు భావనలు (ఉదాహరణకు అక్షాంశాలు, రేఖాంశాలు, దిశలు మరియు పటాలు, గ్రాఫ్‌లు, రేఖీయ మరియు దృశ్య వర్ణనలు అందించవలసిన మ్యాప్‌లు, గ్రాఫ్‌లు, చిత్రాలు, పెయింటింగ్స్, శాసనాలు వంటివి, స్మారక చిహ్నాలను గురించి తెలుసుకునే క్రమంలో వాడే గుర్తులు మొదలైనవి) గురించి దృష్టిలోపం గల విద్యార్థులకు వివరించేటపుడు ఉపాధ్యాయులు తగినంత జాగ్రత్తగా ప్రణాళికను రూపొందించుకోవాలి.
- ఈ పిల్లలకు పర్యావరణం మరియు అంతరిక్షం – భూమి, వాతావరణం, వృక్షసంపద మరియు వన్యప్రాణుల పరిశీలన, వనరులు మరియు సేవల పంపిణీ గురించి తెలుసుకోవడానికి సహాయం అవసరం. రిఫరెన్స్ కోసం విద్యార్థులకు అవసరమయ్యే సామగ్రి – స్పెల్లింగ్ జాబితాలు, అధ్యయన ప్రశ్నలు, ముఖ్యమైన రిఫరెన్స్‌లు అందించవచ్చు. విద్యార్థులు రిఫరెన్స్ చేయడానికి వీలుగా అదనపు సమాచారాన్ని మరింత ఎక్కువగా, స్పర్శతో తెలుసుకోవడానికి వీలుగా ఉండే రూపంలో, చిత్రించిన రూపాలలో అందజేయవచ్చు.
- వినికిడి లోపం ఉన్న పిల్లలు పదజాలం / సాంకేతిక పదాలను, అర్థంచేసుకోవడం అమూర్త భావనలను గ్రహించడం, వాస్తవాలు, పోలికలు, ప్రభావం చూపే సంబంధాలు మరియు సంఘటనల యొక్క కాలక్రమం మొదలైన వాటిని అర్థం చేసుకోవడానికి సహాయం అవసరం. చరిత్ర మరియు పౌరశాస్త్రంలో ఎక్కువగా ఉన్న ముద్రించబడిన అంశాలను (పాఠ్యపుస్తకంలోనివి / రిఫరెన్స్ పుస్తకాలలోనివి) చదువడంవల్ల వారికి బాగా ఉపయోగపడుతుంది.
- బుద్ధిమాంధ్యం గల పిల్లలతో సహా కొంతమంది పిల్లలు సందర్భోచిత చిత్రాలు (దృష్టాంతాలు), పటాలు మరియు గ్రాఫ్‌లను అర్థంచేసుకోవడం కష్టం. సుదీర్ఘమైన వ్యాసాల నుండి కావలసిన సమాచారాన్ని గ్రహించడం చదువడంలో వెనుకబడిన విద్యార్థులకు సవాలుగా ఉంటుంది. సంఘటనల వరుసక్రమాన్ని గుర్తుంచుకోవడం మరియు వాటిని సాధారణీకరించడం మరియు పాఠ్యపుస్తకాల్లోని సమాచారాన్ని పరిసరాలతో అనుసంధానించడం వంటివి వారికి సమస్యలు కలిగిస్తాయని ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలి. కొంతమంది పిల్లలు అమూర్త భావనలను అర్థం చేసుకొని అవగాహన చేసుకోవడానికి పరిమిత సామర్థ్యాలను కలిగి ఉంటారు.


### *సమ్మిళిత వాతావరణం కొరకు మూల్యాంకనం :*

విభిన్న అభ్యసన అవసరాలు గల పిల్లలకు వారి అవసరాలకు తగినట్లుగా తరగతి గదిని రూపొందించడంలో మీకు సహాయపడటానికి కొన్ని ఆలోచనలు మరియు ఉదాహరణలను మునుపటి విభాగం అందించింది. ఈ విభాగం సమ్మిళిత విద్యను అందించే సందర్భంలో మదింపు ప్రక్రియలను (మూల్యాంకనం) ఏ విధంగా అమలుపరచాలో మీకు కొన్ని సూచనలను అందిస్తుంది. మరియు వీటిని అమలు చేయడంలో కొత్త మార్గాలను అభివృద్ధి చేయడాన్ని ప్రోత్సహిస్తుంది. మీ బోధనాభ్యసన ప్రక్రియలకోసం ప్రణాళికను రూపకల్పన చేసేటప్పుడే, ఒక పాఠ్యాంశ బోధనలోనే మూల్యాంకనం కూడా ఉంటుందని గుర్తుంచుకోవాలి. అలా చేయడం ద్వారా, ఒక క్రమ పద్ధతిలో పాఠ్యాంశ బోధన చేయటానికి ప్రణాళిక రూపొందించుకోగలరు. పాఠం చివరలో జరిగే మూల్యాంకనం ద్వారా, మీరు బోధన లక్ష్యాలను ఎంతమేరకు సాధించారో తెలుసుకోవచ్చు.

**NCF 2005 ప్రకారం, మూల్యాంకనం యొక్క ఉద్దేశ్యం**

- పిల్లలను బెదిరించడం ద్వారా అభ్యసనం జరుగుతుందని భావింపరాదు.
- విద్యార్థులను "నెమ్మదిగా నేర్చుకునేవారు", "తెలివైనవారు" లేదా "సమస్యాత్మకమైనవారు" అని వర్గీకరించకూడదు. ఇటువంటివి పిల్లలను వేరుచేస్తాయి. ఇలా చేయడం వల్ల బోధనాభ్యసన యొక్క ఉద్దేశ్యాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం అవుతుంది.






- మిశ్రమ అభ్యసన సామర్థ్యంగల విద్యార్థుల కోసం ఒకే ప్రశ్నకు వైవిధ్యమైన ప్రతిస్పందనలను ప్రోత్సహించాలి. సమాచారాన్ని స్పష్టంగా ఇవ్వాలి. ఒక ప్రశ్న అడిగిన తరువాత దానిపై ప్రతిస్పందించడానికి చిన్న విరామం మరియు సరిపడినంత సమయం ఇవ్వాలి. విషయ వివరణకోసం ఉపయోగించిన కృత్యాలను కూడా మూల్యాంకనం కోసం మళ్ళీ ఉపయోగించవచ్చునని గుర్తుంచుకోవాలి.
- సమాధానాలను ఎన్నుకోవడంలో వెసులుబాటును కలిగించాలి. జ్ఞప్తికి తెచ్చుకొని సమాధానం చెప్పేకంటే ఇచ్చిన వాటిలో గుర్తించడం, సరైన సమాధానానికి రంగువేయడం, కత్తిరించడం మరియు అతికించడం, జతపరచడం, వేరుగా ఉన్న దానిని గుర్తించడం వంటివి ఉండాలి. ఉదాహరణకు
- 'వినడం-ప్రతిస్పందించడం' అనే ప్రక్రియలో చెప్పే ప్రతిస్పందనలలో ఏకశబ్ద ఉచ్చారణ పదాలు (monosyllables) ను అంగీకరించాలి.
- పాఠ్యపుస్తకంలో వర్ణమాలను చూసి రాసే అభ్యాసాలకు బదులుగా, "వాటిని అంచుల వెంబడి కత్తిరించండి" అనే అభ్యాసాలను ఉంచడం ద్వారా, వాటి యొక్క ఆకారాన్ని మరింత దగ్గరగా గమనించడానికి అవగాహన చేసుకోవడానికి వారికి అవకాశం లభిస్తుంది.
- ఉచ్చారణ దోషాలు, పదాలు ఉచ్చరించడంలో సమస్యలు ఉన్న విద్యార్థులు నేర్చుకున్న దానిని ప్రదర్శించడానికి చిత్రాలు మరియు స్టాంపులను ఉపయోగించడం – విద్యార్థులు వారు నేర్చుకున్న అంశాల గురించి చిత్రాన్ని లేదా చిత్రాలను ఉపయోగించి వివరించడాన్ని అనుమతించాలి.
- మౌఖిక, రాత రూపంలో ప్రతిస్పందనల కంటే, ఫ్లాష్‌కార్డులు, పదాల కార్డులు (ఉదాహరణకు, పదాల పరిచయం కొరకు లేదా వ్యాకరణ పరంగా సరైన వాక్యాన్ని నిర్మించడానికి) మరియు చిత్రాలు, నిజమైన వస్తువులును ఉపయోగించవచ్చు. ఉదాహరణకు, మీరు ఒక జంతువు పేరును చెప్పినపుడు దానికి సంబంధించిన ఫ్లాష్‌కార్డును తీయమని విద్యార్థిని అడగండి. నిజరూప వస్తువుల సహాయంతో సమాధానాలను సరిపోల్చడం మరియు సరిచూడటం చేయవచ్చు.

SCERT TELANGANA

**చర్చనీయాంశాలు :**

మీ తోటి వారితో చర్చించండి

- *పాఠశాలలను మరింత సమర్థవంతంగా సమ్మిళిత విద్య అందించేటట్లు చేయడానికి నీవు ఏం చేస్తావు?*
- *పిల్లలు వారి కుటుంబాలతోనూ మరియు సమాజముతోను కలిసి ఉండటానికి సమ్మిళిత విద్య ఏ విధంగా సహాయపడుతుంది?*
- *బోధనాభ్యసన పద్ధతులు మెరుగుపరచడానికీ, విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి సమ్మిళితవిద్య ఎంత మేరకు దోహదపడుతుంది?*




**ముగింపు :**

ఈ మాడ్యూల్ పాఠశాలలను సమ్మిళిత విద్యనందించే దిశగా కృషిచేసే ఉపాధ్యాయులకు మరియు ఇతరులకు (భాగస్వాములకు) విభిన్న గ్రూపుల విద్యార్థులతో సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన జ్ఞానం, వైఖరులు మరియు నైపుణ్యాలను పెంపొందించడానికి దోహదపడుతుంది. జాతీయ విద్యా విధానాలు, పాఠ్యప్రణాళికలు, ప్రత్యేకించి NCF-2005, అభ్యసన ఫలితాలు మరియు వాటిని సాధించడానికి తగిన బోధనాభ్యసన ప్రక్రియలను పాఠకులు నిశితంగా పరిశీలించడానికి దీంట్లోని విషయం ఉపయోగపడుతుంది. సమ్మిళిత విద్యా వ్యూహాలను అమలుపరచడం, ప్రతి ఒక్కరిని సమూహానికి చెందిన సభ్యునిగా అంగీకరించడం, విద్యార్థులందరి యొక్క అభ్యసన అవసరాలను తీర్చడానికి అనుగుణంగా తరగతిగదిని మౌలిక సౌకర్యాల పరంగా, వైఖరుల పరంగా పునర్నిర్మించడం, తరగతిలోని విద్యార్థులందరూ పాల్గొనేలా కార్యక్రమాలను రూపకల్పన చేయడం, విద్యార్థుల యొక్క వైవిధ్యానికి సరిపడేలా పాఠశాలలో అభ్యాసాలు ఉండేలా ఉపాధ్యాయులు దృష్టి పెట్టేలా చేస్తుంది.

**స్వీయ మూల్యాంకనం :**

- ఆయా సబ్జక్టులలోని పాఠాలు బోధించేటప్పుడు విభిన్న అభ్యాసకులకు సహాయం చేయడానికి అనుగుణంగా మీ బోధనాప్రక్రియల్లో సబ్జెక్టు వారీగా మీరు చేసే మార్పుల గురించి తెలియజేయండి.
- ఆ మార్పులను వాటి యొక్క ప్రాధాన్యతాక్రమంలో వరుసగా ఉంచండి.


1.

2

3.

SCERT TELANGANA

- ఈ మార్పులు చేయడానికి ఉపాధ్యాయులుగా మీకు ఏవిధమైన మద్దతు, మార్గదర్శకత్వం అవసరమో చర్చించండి.
- ఈ మార్పులు పిల్లలందరికీ ఎలా ఉపయోగపడుతాయి? మీ యొక్క జవాబులను మీ పాఠశాలలోని తోటి ఉపాధ్యాయుల జవాబులతో పోల్చండి. వారి అభిప్రాయాలను కూడా సేకరించి మీ జాబితాలో చేర్చండి.
- మూల్యాంకనాన్ని అర్థవంతంగా మరియు పిల్లలందరినీ కలుపుకొనిపోయేటట్లుగా ఎలా నిర్వహిస్తారు? మీ యొక్క అభిప్రాయాలను మీ భాగస్వామితో చర్చించండి.




SCERT TELANGANA